

మురిసిన మువ్వన్నెల జెండా

ఘనంగా 79వ స్వాతంత్య్ర దినోత్సవం


పెదగంట్యాడ కూడలిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, తిప్పల దేవన్‌రెడ్డి తదితరులు


నడుపూరులో మహాత్మునికి నివాళులర్పిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్, తదితరులు



జెండాకు గౌరవ వందనం చేస్తున్న సీఐ కామేశ్వరరావు


పెదగంట్యాడ తహసీల్దార్ కార్యాలయంలో..


వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కోమటి శ్రీనివాస్ తదితరులు


నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు


గాజువాక క్లబ్‌లో విద్యార్థుల విన్యాసాలు


సెలెస్ట్‌లో జెండా ఎగురవేస్తున్న సౌత్ ఏసీపీ శ్రీనివాస్


గాజువాక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సెల్యూట్ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ తారకేష్


గాంధీబొమ్మ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న గ్రామపెద్దలు


స్టీల్‌ప్లాంట్ ఈడీ బిల్డింగ్ వద్ద ప్రసంగిస్తున్న సీజీఎం మహంతి


స్టీల్‌క్లబ్‌లో జెండా వందనం చేస్తున్న హెచ్‌ఆర్ విభాగాధిపతి


ఉక్కు కేవీలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డైరెక్టర్ సలీం

పెదగంట్యాడ: స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. పెదగంట్యాడ కూడలి వద్ద 75వ వార్డు అధ్యక్షుడు గొందేశి శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని జెండా ఆవిష్కరించారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, 64వ వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీనివాసరావు, గంట్యాడ గురుమూర్తి, గొందేశి మహేశ్వరరెడ్డి, పల్లా చినతల్లి, కొయ్య భారతి పాల్గొన్నారు.

- 76వ వార్డులో పైడిమాంబ సంక్షేమ సంఘం చైర్మన్లు మంత్రి శంకరనారాయణ, ములకపాక అచ్చెంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- పెదగంట్యాడ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమల జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- న్యూపోర్టు పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ కామేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్యామ్‌సుందర్, అప్పలరాజు, ఏఎస్ఐ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.
- ఇస్లాంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జె. వివేకానందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వార్డు కార్పొరేటర్ బి. సూర్యకుమారి పాల్గొని జెండా ఆవిష్కరించారు.
- జీవీఎంసీ 65వ వార్డు పరిధి ప్రియదర్శిని కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.
- నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు విన్యాసాలతో అదరహో అనిపించారు.

త్రివర్ణ శోభితం

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఈడీ (వర్క్స్) బిల్డింగ్ వద్ద సీజీఎం (వర్క్స్) రంజన్ మహంతి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీజీఎం ప్రవీణ్‌కుమార్, జీఎంలు పి.ఎస్.రావు, జి. రమాదేవి, గౌతమ్ పాల్గొన్నారు.

- స్టీల్‌క్లబ్‌లో స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ విభాగాధిపతి ఎం. మధుసూదనరావు జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి వై. రవికుమార్, కోశాధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.
- స్టీల్ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో యూనియన్ నాయకుడు మంత్రి రాజశేఖర్ జెండా ఎగుర వేశారు. యూనియన్ నాయకులు నీరుకొండ రామచంద్రరావు, రాజు, రమణమూర్తి, కొమ్ము ప్రసాద్ పాల్గొన్నారు.
- స్టీల్‌ప్లాంట్ డీపీఎస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సమీర్ కుమార్ పాండే జెండా ఎగుర వేశారు.
- స్థానిక డీపాల్ పాఠశాలలో ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపేంద్ర జెండా ఆవిష్కరించారు.
- స్థానిక సెక్టార్-1 కేంద్రీయ విద్యాలయంలో జరిగిన వేడుకల్లో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ఆపరేషన్స్) సలీం జి పురుషోత్తమన్ విద్య, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
- స్థానిక సెక్టార్-2 జ్యోతి బాలవిహార్ పాఠశాలలో ఆవరణలో ప్రిన్సిపాల్ ఎ. పద్మజ జెండా ఎగుర వేశారు.

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు కణితి కాలనీ గాంధీ బొమ్మ సెంటర్‌లో జాతీయపతాకాన్ని గ్రామపెద్ద ప్రగడ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బి.గోవింద్, దుగ్గపుదానప్పలు, దామోదర్, గోవిందరాజులు పాల్గొన్నారు.

- 87వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకుడు కోమటి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. నాయకులు పాల్గొన్నారు.

గాజువాక: ఎందరో ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్య్రమని సౌత్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సెలెస్ట్ గేటెడ్ కమ్యూనిటీలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెలెస్ట్ కమ్యూనిటీ అసోసియేషన్ ప్రతినిధులు సింగంపల్లి దేముడు, ఎస్. రమాశంకర్, జేఎస్ రావు, బి. లక్ష్మి, జ్యోతి స్వరూప్, విజయకిషోర్ పాల్గొన్నారు.

- గాజువాక క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్కే ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ వేమూరి కృష్ణమూర్తి, డాక్టర్ వేమూరి శోభ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిక్కా సత్యనారాయణ, కార్యదర్శి చెరుకూరి కృష్ణకుమార్, కోశాధికారి జీవన్‌బాబు పాల్గొన్నారు.
- గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ టి.తారకేష్ జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు.
- 70వ వార్డులోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు బహుమతులు అందించారు.
- 66వ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పెదరెడ్ల ఈశ్వరరావు, దుబాయ్ బాషా, గూన శ్రీనివాసరావు, కుప్పిలి సత్యనారాయణపాల్గొన్నారు.
- 72వ వార్డు చైతన్యనగర్ గౌతమ్ బుద్ధ గ్రంథాలయంలో వార్డు కార్పొరేటర్ ఏజే స్టాలిన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు ఎస్‌వీ సుబ్బారావు, దాసరి సుధాకర్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.
- 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంచవటి టౌన్‌షిప్‌లో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- జీవీఎంసీ 72వ వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకుడు సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి, రామిరెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.
- చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో కరస్పాండెంట్ జి.విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ చంద్ర మహాలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- యాపిల్ ఐ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ యూనివర్సిటీ మాజీ ఉప కులపతి ఎస్.రామకృష్ణారావు జెండా ఆవిష్కరించారు. పాఠశాల డైరెక్టర్ బలరామకృష్ణ పాల్గొన్నారు.
- ఓక్ వ్యాలీ పాఠశాలలో చైర్మన్ బాలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్మీ గ్రూప్ కెప్టెన్ కంభంపాటి నచికేత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- దువ్వాడ రైల్వేస్టేషన్ ఆర్పీఎఫ్ కార్యాలయం వద్ద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బుడుమూరు వెంకటరమణ పతాకావిష్కరణ చేశారు.
- దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలోనావికాదళ కమాండర్ అంకిత్ గ్రోవర్ పతాకావిష్కరణ చేశారు. ప్రిన్సిపాళ్లు జె.సుధాకర్, వై.శ్రీనివాసరావు, బి.అరుంధతి పాల్గొన్నారు.
- లంకెలపాలెంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లుపిన్ హెడ్ పయాస్ విక్టర్, కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు.
- మహాత్మాగాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో సత్రం కూడలిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ పట్టా రామ అప్పారావు పతాకావిష్కరణ చేశారు. చిత్తా రామారావు, గోపిశెట్టి సత్యారావు పాల్గొన్నారు.
- సినర్జీస్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ ఆవరణలో సీనియర్ ఉద్యోగి ఓఎస్ఆర్ శాస్త్రి పతాకావిష్కరణ చేశారు.

అగనంపూడి: దువ్వాడ వీఎస్ఈజెడ్ పరిపాలన భవనం వద్ద జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాళ్ల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.


విద్యార్థినికి పెన్నులు అందజేస్తున్న కార్పొరేటర్ ఉరుకూటి చందు


జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్


అగనంపూడి మహాత్మాగాంధీ సేవా సమితి ఆధ్వర్యంలో ..


దువ్వాడ వీఎస్ఈజెడ్ ఆవరణలో పతాకావిష్కరణ


దువ్వాడ ఆర్పీఎఫ్ కార్యాలయం ఆవరణలో...


మాట్లాడుతున్న కార్పొరేటర్ ఏజే స్టాలిన్


విందిలో బహుమతులు అందిస్తున్న కార్పొరేటర్ అనూష

సత్తెమ్మ.. చల్లగ చూడమ్మా


సత్తెమ్మతల్లిని దర్శించుకుంటున్న దేవన్‌రెడ్డి

పెదగంట్యాడ: జీవీఎంసీ 65వ వార్డు పరిధిలోని రాజీవ్‌మార్గ్‌లో కొలువుదీరిన సత్తెమ్మతల్లిని శుక్రవారం వైఎస్సార్ సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారి పండగ పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు.

వంటషెడ్, ఆర్వోప్లాంట్ పునఃప్రారంభం


ఆర్వోప్లాంట్, వంట షెడ్‌లను పునఃప్రారంభిస్తున్న విక్టర్ తదితరులు

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని వంటషెడ్, హ్యాండ్ వాషింగ్ ప్రాంతం, బాలికల మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్‌లను లుపిన్ ఫార్మా కంపెనీ రూ.5 లక్షలతో ఆధునికీకరించింది. వీటిని శుక్రవారం లుపిన్ హెడ్ విక్టర్, కార్పొరేటర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో లుపిన్ సీఎస్ఆర్ మేనేజర్ వెంకట నారాయణ,నాయకులు సుందరపు అప్పారావు, కర్రి రామజోగినాయుడు, హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సందడిగా కృష్ణాష్టమి వేడుకలు


గోపాలుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని సెక్టార్-2 జ్యోతి బాలవిహార్‌లో శుక్రవారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు అలరించాయి. అనంతరం విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. పద్మజ బహుమతులు అందజేశారు.

ఘనంగా శ్రావణ మాస పూజలు


విశేష అలకంరణలో మహాలక్ష్మి


ఉక్కు త్రిశక్తి ఆలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు


79వ వార్డులో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఉక్కునగరం: శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా పలు ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉక్కునగరంలోని త్రిశక్తి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన చేశారు. అంతకు ముందు మహాలక్ష్మి, మహాదుర్గ, మహాసరస్వతి అమ్మవార్లకు ఆలయ ప్రధానార్చకుడు ఫణిశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం తొమ్మిది రకాల పుష్పాలు, తొమ్మిది రకాల ప్రసాదాలు సమర్పించారు. ఉక్కునగరం, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అగనంపూడి: 79వ వార్డు జూబ్లీహిల్స్‌లోని ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని కన్యకాపరమేశ్వరి పంచాయతన దేవాలయంలో వాసవీమాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో కుంకుమ పూజలు చేయించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ముమ్మిడిశెట్టి ముత్యాలశెట్టి, త్రిమూర్తులు, కొల్లా అప్పలరాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు. పూజలు అనంతరం భక్తులకు

దువ్వాడ సీఐ మల్లేశ్వరరావుకు పురస్కారం


మంత్రి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న దువ్వాడ సీఐ

కూర్మన్నపాలెం: ఉత్తమ సేవలు అందించినందుకు దువ్వాడ స్టేషన్ సీఐ కె.మల్లేశ్వరరావుకు పురస్కారం లభించింది. శుక్రవారం నగరంలోని పోలీసు బ్యారక్సులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

వినాయక ఉత్సవాలకు పందిరి రాట


వినాయక ఉత్సవాలకు పందిరి రాట వేస్తున్న యూత్ సభ్యులు

పెదగంట్యాడ: వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని జీవీఎంసీ 76వ వార్డు పరిధి నడుపూరులో సీజీ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం పందిరి రాట వేశారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు మనీష్, రవి, అంకిత్, సందీప్, సాయి, స్థానికులు పాల్గొన్నారు.